జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

రంగారెడ్డి ఆదివారం 26 జూలై 2026 సంపుటి : 17 సంచిక :02 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# తగ్గనున్న పంటల సాగు



హైదరాబాద్:
రాష్ట్రంలో ఈసారి లక్షలాది ఎకరాలు బీడు భూములుగానే మారిపోనున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో జలాశయాలు, ప్రాజెక్టులు, కాలువల కింద పొలాలన్నీ ఇప్పటికీ బీళ్లుగానే కనిపిస్తున్నాయి. నిరుటి ఖరీఫ్‌తో పోలిస్తే వరి సాగు ఏకంగా 32 లక్షల ఎకరాలకు పైగా తగ్గుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, అందులో ముప్పావు వంతు భూములు బీళ్లుగానే మిగిలే పరిస్థితి. ప్రత్యామ్నాయ పంటల పేరుతో వ్యవసాయ శాఖ చేస్తున్న ప్రయత్నాలను రైతులు పట్టించుకుంటున్న పరిస్థితి లేదు. వచ్చే ఆగస్టు 15 వరకు వరి సాగు చేసుకునే అవకాశం ఉందనే కారణంగా రైతులు వేచి చూసే ధోరణితోనే ఎక్కువగా ఉన్నారు. దీంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర అధికారులు రోజూ సమీక్షలు నిర్వహిస్తూ, ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్రంలో సాధారణంగా సాగయ్యే విస్తీర్ణంతో పోలిస్తే ఈసారి ప్రధాన పంటల సాగు 23.12 శాతం తగ్గుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో వరి సాగయ్యే 30 లక్షల ఎకరాలు బీళ్లు కానున్నాయి. అయితే ప్రత్యామ్నాయ పంటలు వేసేందుకు వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసినా, ఇతర ప్రాంతాల్లో ఉండి వరి సాగు చేసుకునే రైతులు, కౌలు రైతులు ముందుకు రావడం లేదు. శాఖ అంచనా ప్రకారం రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణం 1,32,38,446 ఎకరాలు కాగా, గత ఏడాది ఇది 1,39,28,853 ఎకరాలకు చేరింది. అయితే ఈసారి ప్రధాన పంటలు కేవలం 1,07,08,617 ఎకరాల్లోనే సాగవుతాయని అంచనా వేశారు. మిగిలిన 32,20,233 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంటల సాగుకు అవసరమైన నీరు దొరికే పరిస్థితి లేదు. దీంతో సుమారు 32 లక్షల ఎకరాల్లో వరి సాగు ఉండదని భావిస్తున్న ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తోంది. అయితే ఇప్పటికే పత్తి, మొక్కజొన్న, కంది, సోయాబీన్ వంటి పంటలు వేసే సమయం దాటిపోయింది. ప్రత్యామ్నాయ పంటల కింద పెసర, బొబ్బర్లు, కంది వంటి వాటిని పండించేలా ప్రయత్నిస్తోంది. అయితే ఆగస్టు 15 వరకు వరి నాట్లు వేసుకోవచ్చని భావిస్తున్న రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి పెట్టడం లేదు. ఎల్ నినో ప్రభావం అత్యధికంగా వరిపైనే పడుతోంది. గత ఏడాది వానాకాలంలో 69.89 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగగా, ఈసారి 38.51 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగయ్యే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ అంచనా. ఆగస్టు 15 వరకు మరో 15 లక్షలకు పైగా ఎకరాల్లో నాట్లు జరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



.బంగారు కిరీటంతో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చిన శ్రీ వెంకటేశ్వర స్వామి
.క్యూ లైన్ల ఏర్పాట్లను పరిశీలించిన జంపన ప్రతాప్, జగన్నాథం

# రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను, మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) ప్రధాన గేటు వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి.జె.వై.యం తెలంగాణ రాష్ట్ర మానిటరింగ్ కన్వీనర్ చల్ల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల కోసం ఎదురు చూస్తున్నా



# తొండుపల్లిలో ప్లాట్ కబ్జా,అడిగితే బెదిరింపులు

**ప్లాటు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**ప్లాటు యజమాని సాయికృష్ణ**

**రాజేంద్రనగర్, జూలై 25 (ప్రజా జ్యోతి)** తొండుపల్లిలో ప్లాట్ కబ్జా,అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని ప్లాట్ యజమాని సాయి కృష్ణ ఆరోపించారు. ప్లాట్ యజమాని సాయి కృష్ణ శనివారం విలేకరులతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండుపల్లి గ్రామ రెవెన్యూ లోని సర్వే నెంబర్లు 108 ఈఈ, 108 హెచ్లో ఫ్లాట్ నెంబర్ 394 లో 1000 చదరపు గజాల స్థలాన్ని 2022 డిసెంబర్ 22వ తేదీన సాగి పద్మ అనే మహిళ దగ్గర నుంచి 1147/2022 సేల్ డీడ్ ద్వారా మహేశ్వరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండూరి అర్జున్, నర్కూడ గ్రామానికి చెందిన సి. సాయికృష్ణ అను మేము ఇద్దరం కలిసి జాయింట్గా కొనుగోలు చేశామని తెలిపారు.ఆమె కొనుగోలు చేసిన ప్లాటు తమకు అమ్మిన తర్వాత తాము పొజిషన్లో ఉన్నామని తెలిపారు. అయితే ఇటీవల ఐశ్వర్య బిల్డర్స్ ధర్మేంద్ర శర్మ, రాహుల్ శర్మ, అండ్ అనిల్ అగర్వాల్ యాజమాన్యం వారి ప్రతినిధులు తమ ఫ్లాట్లోకి అనుమతి లేకుండా అక్రమంగా చొరబడి గోడను, ప్లాట్ లోకి వెళ్లడానికి ఉన్న రోడ్డును కూడా పూర్తిగా ధ్వంసం చేసి అడ్డంగా ప్రహరీ నిర్మించారని తెలిపారు. కూల్చి వేసిన చోట మళ్లీ ప్రహరీ నిర్మించడానికి వెళ్తే తమను దౌర్జన్యంగా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. చట్టబద్దంగా కొనుగోలు చేసిన ప్లాట్ లోకి అక్రమంగా అనుమతులు లేకుండా చొరబడి ప్రహరీ,ధ్వంసం చేయడమే కాకుండా రోడ్డున సైతం ఆక్రమించే ప్రహరీ గోడ నిర్మించారన్నారు. ఇదేంటని అడిగిన తమను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయంపై గతంలోనే పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు



చేస్తామన్నారు. ఐశ్వర్య డెవలపర్స్ సంస్థ ప్రతినిధుల నుంచి తమకు ప్రాణహాని ఉందన్నారు. వారి నుండి రక్షణ కల్పించి తమ ప్లాటు తమకు దక్కేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనుమతులు లేకుండా ప్లాటులోకి చొరబడి ధ్వంసం చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను కోరారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**.బంగారు కిరీటంతో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చిన శ్రీ వెంకటేశ్వర స్వామి**

**.క్యూ లైన్ల ఏర్పాట్లను పరిశీలించిన జంపన ప్రతాప్, జగన్నాథం**

**బోయినపల్లి, జూలై 25. (ప్రజా జ్యోతి):** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కంటోన్మెంట్ ప్రాంతంలో శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.బోయినపల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సీతారాంపురంలోని శివాలయం, తాడుబండ హనుమాన్ దేవాలయం తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. న్యూ సిటీ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూలవిరాట్టును బంగారు కిరీటం, రంగురంగుల పూలు, తులసీదళాలతో అర్చకులు సుందరంగా అలంకరించగా, స్వామివారి దివ్య దర్శనం



భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విశేషాలంకరణలు నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజామునే స్నానాదులు ఆచరించి, ఉపవాస దీక్షతో క్యూ లైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. "జై శ్రీమన్నారాయణ... జై జై శ్రీమన్నారాయణ" నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమ్రోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పర్యవేక్షణలో ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లు, తాగునీరు,



తీర్థప్రసాదాల పంపిణీ వంటి ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆషాఢ శుక్ల ఏకాదశినే తొలి ఏకాదశిగా పిలుస్తారు. ఈ రోజున శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి ప్రవేశిస్తాడని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరగోపాల్, ఆత్మనాథ్ రెడ్డి, జగన్నాథం, సుమంత్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నూతన సీఐగా నిగిడాలా సురేష్ బాధ్యతల స్వీకరణ

**శాలువాతో ఘన సత్కారం చేసిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**శాంతి భద్రతలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ**

**కూకట్ పల్లి, జూలై 25 (ప్రజా జ్యోతి)** :సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా నిగిడాలా సురేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర నగర్ డివిజన్కు చెందిన సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా నూతన సీఐని ౕలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పూల బొకే అందజేసి




హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్లో ముఖ్యంగా పాపిరెడ్డి నగర్తో పాటు ఇతర ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం కోసం పోలీసు శాఖ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నూతన సీఐ నిగిడాలా సురేష్కు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విధులు నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత సమర్థవంతంగా సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు. పోలీసు--ప్రజల మధ్య సమన్వయం బలోపేతమైతేనే నేరాల నియంత్రణతో పాటు సమాజంలో శాంతి నెలకొంటుందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, డాకూరి అక్కిరెడ్డి తదితరులు పాల్గొని నూతన సీఐ నిగిడాలా సురేష్కు శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు శాఖతో సమన్వయంగా ప్రజా సమస్యల పరిష్కారానికి, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని నాయకులు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. నూతన సీఐ బాధ్యతల స్వీకరణతో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందుతాయనే ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేశారు.

# పరీక్షల అవకతవకలపై దేశంలో యువతగ్రహం ఫలించింది

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా యువత పోరాటానికి దక్కిన చారిత్రాత్మక విజయం**

**రాజీనామా ఒక్కటే చాలదు విద్యావ్యవస్థలో మార్పు రావాలి**

**కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలి**

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**తలకొండపల్లి,జూలై 25 (ప్రజాజ్యోతి)** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా భారత యువత సాధించిన చారిత్రాత్మక విజయమని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా పరీక్షల్లో జరిగిన అవకతవకలు,పేపర్ లీకులు,ఫలితాల్లో అక్రమాలపై విద్యార్థులు,తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి పోరాడిన సంఘటనను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విలేకరులతో శనివారం వెల్లడించారు.నిజం,న్యాయం మరియు జవాబుదారీతనం కోసం జరిగిన ఈ ఉద్యమానికి యువత ఇచ్చిన బలమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా నిర్ణయానికి ప్రధాన కారణమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఏ విధానాన్ని అయినా యువత సహించదని,ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు ఎంత బలంగా ఉంటుందో ఈ ఘటన మరోసారి రుజువు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు తెలిపారు.ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పోషించిన పాత్రను ఎమ్మెల్యే ప్రశంసించారు.విద్యార్థుల సమస్యలను పార్లమెంట్ లోపల సభను స్తంభింపజేసి,బయట ఆందోళనల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసినందుకే ఈ ఫలితం వచ్చిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి,విద్యార్థుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేవలం ఒక వ్యక్తి రాజీనామాతోనే బాధ్యత ముగిసిపోదని,మొత్తం పరీక్షా విధానంలోనే సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రతి విద్యార్థి నమ్మకాన్ని పొందే పారదర్శకమైన,విశ్వసనీయమైన, ప్రతిభకు న్యాయం చేసే పరీక్షా వ్యవస్థ నిర్మాణం జరగాలని ఆయన ఆకాంక్షించారు.సాంకేతికతను వినియోగించి,పూర్తి



పారదర్శకతతో పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన యువత న్యాయం కోసం ఏకమైతే ప్రజాస్వామ్యం తప్పక స్పందిస్తుందని అన్నారు.యువత ఐక్యత,పోరాట పటిమతోనే దేశంలో విద్యా రంగంలో నిజమైన సంస్కరణలు సాధ్యమవుతాయని,ఈ విజయం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు..

## విద్యార్థుల ఉద్యమానికి చారిత్రాత్మక విజయం

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా**

**పరీక్షలో అన్యాయాలకు గురైన విద్యార్థులకు న్యాయం జరగాలి**

**తలకొండపల్లి మండల యుత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ కుమార్**

**తలకొండపల్లి,జూలై 25 ( ప్రజాజ్యోతి)** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశవ్యాప్తంగా విద్యార్థులు,యువత సాగించిన ఉద్యమానికి దక్కిన చారిత్రక విజయమని తలకొండపల్లి మండల యుత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ కుమార్ అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...నీట్-యూజి 2026 పేపర్ లీక్ మరియు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై న్యాయమైన డిమాండ్ల కోసం



లాఠీచార్జీలు,నిర్బంధాలను సైతం ఎదుర్కొంటూ పోరాడిన విద్యార్థుల ధైర్యసాహసాల సత్ఫలితమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామాకు కారణమైందని విద్యార్థుల ఐక్యమత్యాన్ని వారు అభినందించారు.ఈ ఉద్యమం యువత ఐక్యంగా పోరాడితే మార్పు సాధ్యమేనని మరోసారి నిరూపించింది.కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించి విద్యా వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు చేపట్టాలని వారు కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం ఇకనైనా విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించాలని ఆయన అన్నారు.ఈ ఉద్యమానికి పార్లమెంట్లో గాని,విద్యార్థుల నిరసన జ్వాలలో అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి యువత తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్**

**సుల్తాన్ పల్లిలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్**

**రాజేంద్రనగర్, జూలై 25 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షులు, సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్ గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి,



అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షించిన బాధ్యత తీసుకోవాలన్నారు. అందరూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా వర్షాలు కూడా సమృద్ధిగా కురుస్తాయన్నారు. దీనివల్ల గ్రామంలో త్రాగడానికి, వ్యవసాయానికి నీటి సమస్య రాదన్నారు. మొక్కలు నాటడం వల్ల కార్బన్డయాక్సైడ్ తగ్గి ఆక్సిజన్ లెవెల్ పెరుగుతాయన్నారు. ప్రతి ఇంటి వద్ద విధిగా మొక్కలు నాటి గ్రామాన్ని మండలంలోనే హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఉపసర్పంచ్ దండు శివకుమార్, పంచాయతీ కార్యదర్శి ఎండి నవీద్ హైమద్, వార్డు సభ్యులు మనిషా జనార్ధన్, బ్యాగరి జగన్, నర్సింగ్ ముదిరాజ్, స్వప్న సిద్దయ్య, నాయకులు మైలారం సిద్దు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దర్బారు మైసమ్మ కాలనీలో రూ.27 లక్షల సీసీ రోడ్లకు కృషి చేసిన కూన శ్రీశైలం గౌడ్కు ఘన సన్మానం

**కుత్బుల్లాపూర్ జూలై 25(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని దర్బారు మైసమ్మ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ సందర్భంగా దర్బారు



మైసమ్మ కాలనీలో రూ. 27 లక్షల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి విశేషంగా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాలనీవాసులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరులో పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు అలాగే గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రజలు అనేక మౌలిక సదుపాయాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని, ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాజా బాయ్ తో, దర్బారు మైసమ్మ కాలనీ వాసులు లక్ష్మణ్, దేవదాస్, ప్రదీప్, రాజు గౌడ్, పవన్, శంకర్, అంబయ్య,ప్రసాద్ రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట నూతన ఇన్స్పెక్టర్ సురేష్ సన్మానం



**కుత్బుల్లాపూర్ జులై 25(ప్రజా జ్యోతి )** జగత్గిరిగుట్ట పోలీస్ స్టేషనకు నూతనంగా నియమించబడిన ఇన్స్పెక్టర్ సురేష్ నేడు సిపిఐ స్థానిక నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెల్పడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాగత్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు శాంతియుతంగా జీవించడానికి పోలీస్ లు పార్టీలు కలిసి పనిచెయ్యాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,లెనిన్ నగర్ కమిటీ కార్యదర్శి సాయిలు, కోశాధికారి సదానంద్, యువజన సంఘం నాయకులు ప్రవీణ్,వంశీ,కీర్తి,శాఖ కార్యదర్శులు సహదేవ్ రెడ్డి, వెంకటేష్, మల్లేష్, రమేష్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల వేళ పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ప్రజల కష్టాల సమయంలో ఆర్భాటాలకు తావులేదన్న ఎమ్మెల్యే

హస్తినాపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అందోజు సత్యం చారి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 25(ప్రజాజ్యోతి)** దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్న ప్రస్తుత తరుణంలో, రాష్ట్రంలో యూరియా కొరత,విద్యుత్ కోతలు, సాగునీటి సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈనెల 27న తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారని హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అందోజు సత్యం చారి తెలిపారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు ప్రకృతి కారణంగా వచ్చినవి కావని,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల ఫలితంగా ఏర్పడిన సంక్షోభమని విమర్శించారు.రైతులు ఎరువుల కోసం పడిగాపులు కాస్తూ, విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో పంటలపై ఆందోళన చెందుతుంటే,మరోవైపు నీట్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.ఇలాంటి సమయంలో వ్యక్తిగత వేడుకలు నిర్వహించడం కంటే ప్రజల కష్టాలకు సంఘీభావంగా ఉండడం సముచితమనే భావనతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్నారని సత్యం చారి పేర్కొన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం రోజు తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండటం ఇక్కడ గమనించదగ్గ విషయం. ప్రజలు కష్టాల్లో ఉండగా తాము పుట్టినరోజు వేడుకల పేరిట హంగు ఆర్భాటాలు చేసుకోవడం భావ్యం కాదని ప్రజలు ఏ రోజు సంతోషంగా ఉంటే ఆ రోజే తమ పుట్టినరోజు అనే భావనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఉన్నట్లుగా తెలుస్తుంది.

# ఢిల్లీ విద్యార్థులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ

కార్యకర్తలతో కలిసి నెక్లెస్ రోడ్‌కు భారీగా తరలివెళ్లిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి,జూలై 25.(ప్రజా జ్యోతి):** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జీకి నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొనేందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్యాంపు కార్యాలయం నుంచి భారీగా బయలుదేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ఢిల్లీలో న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులపై జరిగిన అమానుష లాఠీఛార్జీని తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత, ప్రజాస్వామ్యం సాధించిన విజయమని పేర్కొన్నారు.రాజీనామాతో సరిపెట్టకుండా, నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని, ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీజేపీ పాలనలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు ప్రారంభించారని, ఈ రాజీనామాతో బీజేపీ పతనం మొదలైందని ఎమ్మెల్యే శ్రీగణేష్ వ్యాఖ్యానించారు.

# కూకట్ పల్లి నూతన సీఐని కలిసిన ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కర్కనాగరాజు



**కూకట్ పల్లి, జూలై 25 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నూతన సీఐగా ఇటీవల పదవి భాద్యతలు చేపట్టిన డి.స్వామి గౌడ్ ని కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కతో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఇన్స్పెక్టర్ స్వామి గౌడ్ ఈ సందర్భంగా కోరారు. కర్క నాగరాజు మాట్లాడుతూ కొత్త సి.ఐ అంకితభావంతో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించడం లో నిబద్ధతో కూకట్ పల్లి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు జక్కుల అశోక్, ఐ సి డి కంటైనర్ యూనియన్ నాయకులు జగన్, కర్క మహేష్, రమేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 25 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండబోతున్నారని హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్ అన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ వ్యవహారం లో విద్యార్థులు ఆందోళనలో ఒకవైపు, రాష్ట్రంలో యూరియా కొరత విద్యుత్ కోతలు సాగునీటి సమస్యలతో రైతుల ఇబ్బందులు మరోవైపు ప్రళయతాండవం చేస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రజల బాధలను ప్రత్యక్షంగా చూస్తూ తాము హంగు ఆర్భాటాలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సబబు కాదనే ఆలోచనలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కరు సంతోషంగా లేరన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తమ వంతు సంఘీభావంగా ఉండాలన్నదే ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి అభిమతమన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని చెన్నగోని శ్రీధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థి--యువజనుల పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్యం గెలిచింది

టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు




**శేరిలింగంపల్లి,జూలై 25 (ప్రజాజ్యోతి):** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు,ప్రజాస్వామ్య శక్తులు సాగించిన నిరంతర పోరాటాల విజయమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ పేర్కొన్నారు.నీట్ వ్యవహారంలో జరిగిన అవకతవకలు, విద్యా వ్యవస్థలో నెలకొన్న అక్రమాలు, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై విద్యార్థులు, యువజనులు దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమాలు కేంద్ర ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గేలా చేశాయని ఆయన అన్నారు. ప్రజల ఐక్య పోరాటం ముందు అధికార అహంకారం నిలవదని ఈ పరిణామం మరోసారి నిరూపించిందన్నారు.విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలని, పారదర్శకమైన, సమాన అవకాశాలు కల్పించే విద్యా విధానాన్ని అమలు చేయాలని టి. రామకృష్ణ డిమాండ్ చేశారు. నీట్ వంటి పరీక్షల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేసే విధానాలను పునఃసమీక్షించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ప్రజల చైతన్యపూర్వక పోరాటాలేనని,విద్యార్థులు, యువజనులు ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై మరింత ఐక్యంగా ఉద్యమించాలని టి.రామకృష్ణ పిలుపునిచ్చారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో ఈఏపీసెట్ విద్యార్థులకు అండగా ఏబీవీపీ

ప్రవేశాల ప్రక్రియలో ప్రతి దశలో మార్గదర్శకత్వం.. ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

సర్టిఫికెట్ వెరిఫికేషన్ నుంచి హాస్టల్, స్కాలర్‌షిప్‌ల వరకు సమగ్ర సహాయం




**కూకట్ పల్లి, జూలై 25 (ప్రజా జ్యోతి)** :ఈఏపీసెట్ ద్వారా జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్)లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జేఎన్‌టీయూహెచ్ యూనిట్ ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసింది. ప్రవేశాల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే సందేహాలను నివృత్తి చేస్తూ, చేరిక ప్రక్రియను సులభతరం చేయడం ఈ హెల్ప్‌డెస్క్ ముఖ్య ఉద్దేశమని యూనిట్ ప్రతినిధులు తెలిపారు. ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా కళాశాల ప్రవేశాల ప్రక్రియ, ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన, ఆన్‌లైన్ రిపోర్టింగ్, ఫీజు చెల్లింపు, హాస్టల్ వసతి, స్కాలర్‌షిప్‌లు, అకడమిక్ వివరాలు, తరగతుల ప్రారంభం వంటి ప్రవేశాలకు సంబంధించిన అన్ని అంశాలపై విద్యార్థులకు సమగ్ర సమాచారం, మార్గదర్శకత్వం, అవసరమైన సహాయం అందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం ఈఏపీసెట్ ద్వారా జేఎన్‌టీయూహెచ్‌లో చేరే వేలాది మంది విద్యార్థులు కొత్త వాతావరణం, ప్రవేశాల ప్రక్రియపై అవగాహన లేక ఇబ్బందులు ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో ఈ హెల్ప్‌డెస్క్ వారికి ఎంతో ఉపయోగపడుతుందని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, విద్యార్థి సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జేఎన్‌టీయూహెచ్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని హెల్ప్‌డెస్క్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ జేఎన్‌టీయూహెచ్ యూనిట్ విజ్ఞప్తి చేసింది.

# జగద్గిరిగుట్ట సిఐ సురేష్ కు చంద్రారెడ్డి శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, జూలై 25 (ప్రజా జ్యోతి)** :జగద్గిరిగుట్ట నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సురేష్ కు వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు వెల్ఫేర్ సభ్యులు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ప్రదన కార్యదర్శి ఆర్. భగవంతరెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, నేతలు ఆర్. తిరుపతిరెడ్డి, పి .శంకర్ రెడ్డి, తాటి కిరణ్, సత్యనారాయణ రెడ్డి, కనకయ్య, హెచ్ రాజు రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించిన బి.ఆర్.ఎస్.ఎల్.పి.విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్ జులై 25(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమాన్ని తమ హక్కుగా, బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. పెట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా తన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత ఎన్నికల సిబ్బందికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి పౌరుడు తన కుటుంబ సభ్యులతో పాటు పొరుగువారు, స్నేహితులు, బంధువులను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, ఓటు విలువను అందరికీ తెలియజేస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో సమర్పించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు మహేశ్వరి, రాజ్‌కుమార్, బీఎల్ఏలు వినయ్, లావణ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంపై దృష్టి పెట్టాలి...

షాద్‌నగర్ జోన్ డీసీపీ సిహెచ్ శిరీష రాఘవేంద్ర

సైబర్ భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన



**కొత్తూర్ జులై 25 (ప్రజా జ్యోతి)** కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను షాద్‌నగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) సి. హెచ్. శిరీష రాఘవేంద్ర శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి పలు విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు తమ పూర్తి దృష్టిని చదువుపైనే కేంద్రీకరించాలని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని డీసీపీ సూచించారు. అలాగే సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని హితవు పలికారు. విద్యార్థినులకు సైబర్ భద్రత, డ్రగ్స్ (మాదకద్రవ్యాల) వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నిబంధనలు మరియు వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించారు.?ధైర్యంగా ఫిర్యాదు చేయాలి: ఏవైనా వేధింపులు, బెదిరింపులు (ర్యాగింగ్/బిల్డింగ్) లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఎదురైతే ఎలాంటి సంకోచం లేకుండా తక్షణమే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. ?అంతకుముందు కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను కూడా ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నర్సయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నేతలు



**తలకొండపల్లి,జూలై 25 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తిక్కల శ్రీను శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మరణించారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి సానుభూతి తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించి బాధిత కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా రూ.4వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే రాంపూర్ గ్రామ మాజీ హనుమాన్ దేవాలయ చైర్మన్ మొక్తాల నరసింహులు గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు రూ.4వేల రూపాయలు,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న హరిమోహన్ రెడ్డి రూ.2 వేల రూపాయలు అందజేసి బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలిచి మొత్తంగా మృతుని కుటుంబానికి రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కృష్ణారెడ్డి,అశోక్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,రామాదాసు, వార్డు సభ్యులు తిక్కల జంగలి,సుధాకర్,యువ నాయకులు శివ,వెంకటేష్,కిరణ్,రాము,గణేష్,హరీష్,మల్లేష్,సాయికిరణ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ, ఎస్ఐని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



చేవెళ్ల జూలై 25(ప్రజా జ్యోతి): చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ రావును ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడమే తమ లక్ష్యమని, ప్రజా సంఘాల సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్ చేపడతామని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్‌తో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బ్యాతల శివశంకర్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ, మున్సిపల్ ఇన్‌చార్జి పొట్ట దయాకర్, మండల ఉపాధ్యక్షుడు చేవెళ్ల మల్లికార్జున మాదిగ, ఊరెళ్ల గ్రామ అధ్యక్షుడు గంగారపు నరేష్, అల్లవాడ గ్రామ అధ్యక్షుడు విజయ్, గుండాల గ్రామ అధ్యక్షుడు మల్లేష్, గొల్లపల్లి గ్రామ అధ్యక్షుడు వెంకటేష్, దామరగిద్ద గ్రామ అధ్యక్షుడు చంద్రయ్య, సీనియర్ నాయకులు మల్లేష్, నర్సింలు, శివ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తికి గౌరవం పర్యావరణానికి బాధ్యత ఉప్పల్‌లో 'ప్రాజెక్ట్ ఉద్వాసన'

## ప్రారంభించిన ఎంఎంసీ కమిషనర్





**ఉప్పల్,జులై25,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 'ప్రాజెక్ట్ ఉద్వాసన'కు శ్రీకారంఎంఎంసీ పరిధిలోని మూడు జోన్లలో ఒక్కో ఆలయం ఎంపిక పాత దేవతామూర్తులు, చిత్రపటాలు, ఫ్రేమ్‌లు, ఇతర పవిత్ర వస్తువులకు సంప్రదాయబద్ధంగా ఉద్వాసన

పవిత్ర వస్తువులను పర్యావరణహిత రీసైక్లింగ్‌కు తరలించే వినూత్న కార్యక్రమం భక్తి, సంప్రదాయం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణల సమన్వయమే లక్ష్యం మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక విశ్వాసాలకు గౌరవం కల్పిస్తూనే పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన 'ప్రాజెక్ట్ ఉద్వాసన -- డివైన్ డ్రైవ్' కార్యక్రమాన్ని ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ ఉప్పల్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంప్రదాయ బద్ధమైన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కమిషనర్, ప్రజల నుంచి సేకరించిన పాత, వినియోగంలో లేని దేవతామూర్తులు, దేవుళ్ల దేవతల చిత్రపటాలు, ఫ్రేమ్‌లు, ఇతర పవిత్ర వస్తువులకు గౌరవప్రదంగా ఉద్వాసన పలికే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'ప్రాజెక్ట్ ఉద్వాసన' అమలులో భాగంగా ఎంఎంసీ పరిధిలోని ఉప్పల్, మల్కాజ్‌గిరి ఎల్‌బీ నగర్ జోన్లలో ఒక్కో ఆలయాన్ని ప్రత్యేక కేంద్రంగా ఎంపిక చేశారు. ఉప్పల్ జోన్‌లో జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్ ఉప్పల్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మల్కాజ్‌గిరి జోన్‌లో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ మల్కాజ్‌గిరి ప్రాంతంలోని ముడుగుళ్ల ఆలయంలో ఎల్‌బీ నగర్ జోన్‌లో జోనల్ కమిషనర్ వికాస్ మహతో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో , అదనపు కమిషనర్ రఘు ప్రసాద్ 3 జోన్ లో జరిగిన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పజల నుంచి సేకరించిన పాత, వినియోగంలో లేని పవిత్ర వస్తువులను చెరువులు, నాలాలు, రహదారులు లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో పారవేయకుండా,వాటి పవిత్రతకు భంగం కలగని విధంగా సంప్రదాయబద్ధంగా ఉద్వాసన నిర్వహించిన అనంతరంబాధ్యతాయుత

మైన, పర్యావరణహిత రీసైక్లింగ్ ప్రక్రియకు తరలించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక విశ్వాసాలకు గౌరవం ఇస్తూనే పవిత్ర వస్తువులను శాస్త్రీయంగా, పర్యావరణహితంగా నిర్వహించడమే 'ప్రాజెక్ట్ ఉద్వాసన' ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. భక్తి--సంప్రదాయం--పరిశుభ్రత--పర్యావరణ బాధ్యతలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే వినూత్న కార్యక్రమంగా దీనిని తీర్చిదిద్దాలని సూచించారు.

పాత పవిత్ర వస్తువులను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా కార్పొరేషన్ నిర్దేశించిన కేంద్రాలకు అప్పగించి, నగర పరిశుభ్రత, జలవనరుల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు.

# భాగ్యలత నుంచి హైకోర్టు కాలనీ కమాన్ వరకు ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు

## వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

## ఫుట్‌పాత్‌లపై ఉన్న ఫర్నిచర్, పండ్ల దుకాణాలను తొలగింపు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 25 (ప్రజాజ్యోతి)** ప్రజలు ఫుట్‌పాత్‌లపై సురక్షితంగా నడిచేలా చేయడంతో పాటు రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టిన వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. భాగ్యలత చౌరస్తా నుంచి హైకోర్టు కాలనీ కమాన్ వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన ఫర్నిచర్ దుకాణాలు,పండ్ల దుకాణాలు తదితర వ్యాపారాలను ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి పర్యవేక్షణలో వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు ఫుట్‌పాత్‌లపై వ్యాపారం నిర్వహించవద్దని, రోడ్లపై సామగ్రిని ఉంచి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. పాదచారుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు,ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల కారణంగా పాదచారులు రోడ్డుపైనే నడవాల్సి వస్తుండగా, వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేక డ్రైవ్‌తో ఆక్రమణలను తొలగించడంతో పాదచారులకు సౌకర్యం కలగడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ కూడా కొంత మేర తగ్గుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నీట్ అమరవీరులకు మొయినాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

## కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకుల ఆందోళన

## విద్యార్థుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు



**మొయినాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి)** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్ష లీకేజ్ ఘటనను నిరసిస్తూ జరిగిన ఉద్యమంలో మృతి చెందిన విద్యార్థుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శనివారం మొయినాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించి, వారి త్యాగాన్ని స్మరించుకున్నారు. అనంతరం "జోహార్ నీట్ అమరవీరులకు" అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే విధానాలను సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బాకారం జాగీర్ గ్రామ అధ్యక్షులు బంది అనిల్ ముదిరాజ్, వార్డు సభ్యులు మాడి దినేష్ రెడ్డి, కొండకళ్ల మహేందర్, నాయకులు విష్ణు చైతన్యతో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థుల హక్కులను కాపాడాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జూలై 25.(ప్రజా జ్యోతి):** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మోండా డివిజన్ పరిధిలోని శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ పెరుమాళ్ వెంకటేశ్వర స్వామి దేవాలయాలను శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సిరిసంపదలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన భరతనాట్యం




**ఉప్పల్ జులై 25 ప్రజా జ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సరితా ప్రవీణ్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో వినాయక కౌతం, పుష్పాంజలి, మధుర మధుర, కావడి చిందు, దేవి శబ్దం, హనుమాన్ చాలీసా మొదలైన అంశాలను యశస్వినీ, కీర్తన సంగీత, మిషిత, ప్రగతి, ఆద్రితి, తనుశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**తలకొండపల్లి,జూలై 25 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తిక్కల శ్రీను శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందారు. గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి మన ధైర్యాన్ని కల్పించారు. తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయంగా రూ. 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ రూ. 2 వేల రూపాయలు, గ్రామ 3వ వార్డు సభ్యులు దొరుబాయి లాలమ్మ జంగయ్య రూ. 500 రూపాయలు చొప్పున రూ. 5500 రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు వార్డు సభ్యులు దొరుబాయి లాలమ్మజంగయ్య,గ్రామ మత్స్యశాఖ సొసైటీ ప్రధాన కార్యదర్శి చిల్కం శేఖర్,మాజీ సర్పంచ్ డి. మణెమ్మయాదయ్య,మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,మాజీ హనుమాన్ దేవాలయ అధ్యక్షులు సప్పిడి జానయ్య,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన అధ్యక్షులు బోదాస్ నరసింహ,నాయకులు డి. శ్రీనయ్య,పోలే. రామయ్య,దశరథం,డి. అంజయ్య,రొయ్యల రమేష్,డి. యాదయ్య,యువ నాయకులు రొయ్యల రమేష్, మల్లేష్,మల్లయ్య,కాకి జగదీష్,టి. మహేష్,టి. శ్రీకాంత్,టి. మహేష్,టి. లక్ష్మణ్,టి. మహేష్,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పక్షాన రాహుల్ గాంధీ పోరాటానికి దక్కిన విజయం

## గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా



**కొత్తూర్ జులై 25 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల పక్షాన నిలబడి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన పోరాటానికి ఇది విజయమని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయంగా ఆయన అభివర్ణించారు. విద్యార్థుల సమస్యలపై రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తూ, వారి పక్షాన నిలిచారని పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా చోటుచేసుకున్న పరీక్షల అక్రమాలు, అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడిందన్నారు. ఈ పోరాటాల ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని తెలిపారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనుల్ని పరిశీలించిన డిపిఓ, డిఎల్పిఓ




**యాచారం, జులై 25 (ప్రజాజ్యోతి):** జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, డిఎల్పిఓ సాధన మాల్ గ్రామపంచాయతీలోని చేపట్టిన అభివృద్ధి పనుల్ని అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల్లో భాగంగా గ్రామ పంచాయతీ భవన పనులు, స్కూల్ బిల్డింగ్ పెయింటింగ్- గ్రావెలింగ్ , బోర్ మోటార్ పనులు, లైబ్రరీ బిల్డింగ్ పనులు, బస్టాండ్ వద్ద గ్రావెలింగ్ పనులు, జాతీయ రహదారిపై స్ట్రీట్ లైట్స్ పనులు పరిశీలించారు. పనులకు సంబంధించిన కొలతలను తనిఖీ చేయడంతో పాటు రికార్డుల వెరిఫికేషన్ కోసం రికార్డుల్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. తనిఖీలో ప్రజా ప్రతినిధులు, పంచాయతీరాజ్ ఏఈ వంశీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుభాస్, ఎంపీ ఓ శ్రీలత, పంచాయతీ సెక్రటరీ తదితరులు ఉన్నారు.

# గ్రామస్థాయి నుంచే జనసేన బలోపేతమే లక్ష్యం

**జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం**

**చేవెళ్ల పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సమావేశంలో రామ్ తాళ్లూరి**

**చేవెళ్ల, జూలై 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణలో గ్రామస్థాయి నుంచే జనసేన పార్టీని పటిష్టపరిచి, రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బలమైన రాజకీయ శక్తిగా నిలవడమే లక్ష్యమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన అజెండా అని, యువత రాజకీయాల్లోకి వచ్చి మార్పుకు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల పరిధిలోని ఏఎంఆర్ గార్డెన్‌లో జనసేన జాయినింగ్ కమిటీ సభ్యులు చిరాజ్ ప్రజిత్ గౌడ్, తనూజా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన చేవెళ్ల పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పార్టీ ప్రచార కార్యదర్శి ఆర్.కే. సాగర్, స్టార్ క్యాంపెయినర్ తనీష్ అల్లాడి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా రామ్ తాళ్లూరి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రాజకీయాలకు జనసేన వేదికగా నిలుస్తోందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే 6 వేల సభ్యత్వాలు నమోదయ్యాయని, త్వరలోనే ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి సంస్థాగతంగా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల తరఫున పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. కుటుంబ వారసత్వ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా సేవా దృక్పథంతో రాజకీయాలు చేయాలనుకునే యువత జనసేనలోకి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కల్పిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం పలువురు యువకులు జనసేన పార్టీలో చేరగా, రామ్ తాళ్లూరి, ఆర్.కే. సాగర్, తనీష్ అల్లాడి పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మచ్చా సుధాకర్, ముమ్మారెడ్డి, ప్రేమ్ కుమార్, మేకల సతీష్ రెడ్డి, మీసాల శ్రీనివాసరావు, గడల శ్రీనివాసరావు, రామకృష్ణ మిరియాల, శిరీష పొన్నూరు, దామోదర్ రెడ్డి, సురేష్ రెడ్డి, గుడిబండ రవి, జాగీర్దర్ (కర్ణాటక), ప్రేమ్ గాంధీతో పాటు చేవెళ్ల పార్లమెంట్ పరిధి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట: కెపిహెచ్‌బి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజు యాదవ్

**హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి -- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**

**ప్రజల సహకారంతోనే సురక్షిత రహదారుల నిర్మాణం సాధ్యం: ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పిలుపు**

**కూకట్ పల్లి, జూలై 25 (ప్రజా జ్యోతి)** :ప్రజల ప్రాణాల రక్షణకు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కెపిహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఇటీవల కెపిహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయడమే కాకుండా ప్రజల్లో బాధ్యతాయుతమైన రవాణా సంస్కృతిని పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణించే ప్రతి సందర్భంలో నాణ్యమైన రక్షణ శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని సూచించారు. శిరస్త్రాణం ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే డ్రైవర్లు, ప్రయాణికులు తప్పనిసరిగా భద్రతా పట్టీ ధరించాలని సూచించారు. ఇది ప్రమాద సమయంలో గాయాల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తుందని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టవిరుద్ధమే కాకుండా అత్యంత ప్రమాదకరమని రాజు యాదవ్ హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ సంకేతాలను ఉల్లంఘించడం వంటి చర్యలు అమాయకుల ప్రాణాలను బలితీసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వినియోగం, తప్పు దిశలో ప్రయాణించడం, ఎర్రసిగ్నల్‌ను దాటడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. రహదారులపై నడిచే పాదచారులు కూడా జీబ్రా క్రాసింగ్‌లను వినియోగిస్తూ ట్రాఫిక్ సంకేతాలను పాటించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి పౌరుడు తన కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాజు యాదవ్ విజ్ఞప్తి చేశారు. "ట్రాఫిక్ పోలీసులు మాత్రమే కాదు, ప్రజల సహకారం కూడా ఉంటేనే ప్రమాదరహిత సమాజాన్ని నిర్మించగలం" అని ఆయన అన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి, సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా విలువైన ప్రాణాలను కాపాడు కోవచ్చని కెపిహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజు యాదవ్ పునరుద్ఘాటించారు.




# నూతన సీఐ, ఎస్ఐకి శుభాకాంక్షల వెల్లువ

**మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం నేతలు**

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్ష**

**చేవెళ్ల, జూలై 25 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ రావులను శనివారం కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం పార్టీల నాయకులు వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి వారి పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ--ఆగిరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఐ, ఎస్ఐలను కలిసి అభినందనలు తెలిపారు. ప్రజలకు న్యాయబద్ధమైన సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా పనిచేయాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం చేవెళ్ల మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు డా. వైభవ్ రెడ్డితో పాటు బీజేపీ నాయకులు నూతన సీఐ, ఎస్ఐలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని కోరారు.అలాగే సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కూడా సీఐ నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ చట్టబద్ధ పాలనను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కాసుల రాము గౌడ్, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు, గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్,కృష్ణ నాయక్, నర్సింలు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, ఎర్ర గోపాల్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మల్గారీ మల్లారెడ్డి, నడిమూళ్ల శంకర్ రవీందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి దామోదర్ రెడ్డి శెట్టి సాయి సచిన్ మహేందర్ తెలుగు శివ ప్రజా ప్రతినిధులు బీజేపీ పార్టీ నాయకులు అశోక్, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అభిశేఖర్ రెడ్డి, గణేష్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, కేవీపీఎస్ మండల కన్వీనర్ మాల జంగయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చందు, నాయకులు అల్తాఫ్, గంగాధర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.







# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**మొక్కల పెంపకంతోనే కాలుష్య నియంత్రణ**

**యాచారం, జులై 25 (ప్రజాజ్యోతి):** భక్తుల పాలిట కొంగు బంగారం గా వెలసిన తక్కల్లపల్లి, కొత్తపల్లిలో వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో వాటర్ సంస్థ వారి ఆధ్వర్యంలో హెచ్ఎస్బిసి సహకారంతో మొక్కలు నాటారు. హెచ్ఎస్బిసి ఉద్యోగస్తులు స్వచ్ఛందంగా శ్రమదానం ద్వారా వెయ్యి మొక్కలు నాటారు. మరింత పచ్చదనం సంతరించుకునేలా నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి మొక్కల పెంపకం తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ వెన్నెల శేఖర్, తక్కలపల్లి సర్పంచ్ నరేందర్ రెడ్డి, తమ్మలోనిగూడ సర్పంచ్ రామిరెడ్డి, ఎంపీడీవో రాధారాణి, ఏపీఓ లింగయ్య, దేవాదాయ కమిటీ చైర్మన్ లు నారాయణ రెడ్డి, సింహం తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా నిలుస్తున్న సీఎం సహాయ నిధి



**తలకొండపల్లి,జూలై 25 (ప్రజాజ్యోతి)** ఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకున్న నిరుపేదకు సీఎం సహాయ నిధి చేయూతనిస్తుందని రాంపూర్ గ్రామ మాజీ హనుమాన్ ఆలయ చైర్మన్ మోక్తాల నరసింహులు గౌడ్ అన్నారు.తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంగాయపల్లి గ్రామానికి చెందిన సహోదరు రెడ్డి మూడు నెలల క్రితం హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.ఈ విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సూచనల మేరకు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం మంజూరైంది.శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ హనుమాన్ ఆలయ చైర్మన్ మోక్తాల నరసింహులు గౌడ్ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు రమేష్,నరేష్ నాయకులు శీను,గోపాల్,నరసింహ, వెంకటయ్య తదితరులున్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన బిజెపి నాయకులు

-ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులతో అభివృద్ధి పనులు చేశాం

-మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాహు శ్రీలత

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్

**తాండూరు జులై 25 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలోని 24 వ వార్డులో స్థానిక మాజీ కౌన్సిలర్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాహు శ్రీలత లక్ష్మి కాంత్, ఆధ్వర్యంలో ఎంపి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం, కౌన్సిలర్ అంతారం కిరణ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం బిజెపి నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. ప్రస్తుతం 24 వ వార్డులో రూ 5 లక్షల ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని చెప్పారు. వార్డులోని సంగారెడ్డి ఇంటి నుంచి తుల్జభవాని దేవాలయం వరకు రూ 5 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. తాండూరు పట్టణ అభివృద్ధి కోసం చేవెళ్ళ పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర రెడ్డి సహకారంతో ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన పథకం కింద కేంద్రం ద్వారా నేరుగా వస్తున్న నిధులతోనే అభివృద్ధి పనులు చేశామన్నారు. నియోజకవర్గానికి ఇప్పటి వరకు దాదాపు రూ 80 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తాండూర్ నియోజకవర్గానికి రెండు కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



# మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య.


**కోటపల్లి, జులై 25(ప్రజా జ్యోతి):**కోటపల్లి మండల పరిధిలో నీ రాంపూర్ గ్రామానికి చెందిన మాదారం కృష్ణ తండ్రి అనంతయ్య వయసు 25 సంవత్సరాలు కృష్ణ కు 8 సంవత్సరాల క్రితం గంగోత్రి అనే అమ్మాయి తో వివాహం జరిగింది 8 సంవత్సరాలనుండి పిల్లలు కావట్లేదు అని కృష్ణ మద్యానికి అలవాటు పడ్డాడు, శనివారం రోజున (25.07.2026)10 గంటలకు తన పత్తి చేనుకి పురుగుల మందు కొట్టడానికి అని వెళ్లి మద్యం మత్తులో అదే పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లారు అక్కడ కృష్ణ చనిపోయాడు అని డాక్టర్లు చెప్పారు,కృష్ణ భార్య మాదారం గంగోత్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అని కోటపల్లి ఎస్ఐ శైలజ తెలిపారు.



# విద్యార్థి ప్రజా సంఘాల పోరాటాల ఫలితం ఫలించింది

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**తాండూరు జులై 25 ప్రజా జ్యోతి :-**ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాల సమక్షంలో జరుగుతున్న నిరాహార దీక్షల ఫలితంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం జరిగిందని విద్యార్థి, ప్రజా సంఘాలు పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ ,కేవీపీఎస్ ,వ్యవసాయ కార్మిక సంఘం,ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన నీట్ పేపర్ లీక్ అంశానికి సంబంధించి బాధ్యతవహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి సంఘాలతో పాటు ప్రజాసంఘాల పోరాటాల ఫలితమేనని గుర్తు చేశారు. నిరసనలో భాగంగా ఢిల్లీలో విద్యార్థి యువతపై జరిగిన దాడులో గాయపడిన విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలన్నారు.నీట్ పేపర్ లీకేజ్ కారణంగా తీవ్ర మనస్థాపానికి గురైన ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను కేంద్రం అన్ని విధాల ఆదుకోవాలని, వెంటనే ఎన్టిఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా దేశంలో విద్య కేంద్రీకరణ విధానాలను వెనక్కి తీసుకోని వి బి ఎస్ ఎ బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాస్,కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య,వ్యసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు బుగ్గయ్య, ఎస్సీ,ఎస్టీ,బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు కొత్తూరు చంద్రయ్య,కేవీపీస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడు కోళ్ల గోపాల్, అశోక్,వెంకటేష్,బాల్ రాజ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర వీడియో జర్నలిస్టు అసోసియేషన్

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఛైర్మన్ ఖ కేశవరావు గారికి వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వటం జరిగింది

సార్

మేము తెలంగాణ వీడియో జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులం ముందుగా తెలంగాణ బిడ్డలం.

తెలంగాణ వాదాన్ని అస్తిత్వాన్ని లాఠీ చార్జ్..రాళ్ల దెబ్బలు.. టియర్ గ్యాస్ లను.. సమర్థంగా ఎదుర్కొనీ ఉద్యమాన్ని గల్లి నుంచి ఎవశ్రీష్టఅ వరకు ఊర్ల నుంచి ఉస్మానియా యూనివర్సిటీ వరకు పల్లెటూర్లలో జరిగిన పట్టణములో జరిగిన ముందుండి మా కెమెరా తో ప్రపంచానికి తెలియజేసిన బిడ్డలం అందరికీ తెలంగాణ పోరాటాన్ని ముందుండి ప్రపంచానికి తెలియజేసిన మేము ఈరోజు వెనుకబడి ఉన్నాము.

మేము ఏ సంస్థలో పనిచేసిన తెలంగాణ వాదాన్ని ఎక్కడా విడిచిపెట్టలేదు

మా కెమెరాలు పక్కనపెట్టి ఉస్మానియాలో కానీ ఎక్కడ ఉద్యమం జరిగినా వారితో పోరాటం చేసినం ఆడినం పాడినం

కానీ ఈరోజు మామ్మల్ని ఉద్యమకారులుగా గుర్తించాలి అంటే మీ దగ్గర ఏముంది అని అడిగిన పెద్దల ముందు అచేతనంగా నిలబడినం

సార్ ఈరోజు మేము ఉద్యమకారులం.. తెలంగాణ రావడానికి మేమే కృషి చేసినం అని వందలాదిమంది మీ దగ్గరికి వచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారంటే వారు చేసిన ఉద్యమాన్ని మేమే కదా సమాజానికి తెలియజేసింది.

అది మా చేతిలో ఉన్న కెమెరా తో వారిని మేము బంధించినం మేము తీసిన వీడియోలని ప్రూఫ్ గా చూపెట్టి ఈరోజు వారు మీ ముందు నిల్చున్నారు.

అంత కష్టపడి తీసిన మేము ఎటూ కాకుండా వెనక నిలబడి ఉన్నాము

ఉద్యమానికి ఊపిరి పోసి సమాజానికి తెలియజేసిన మా వీడియో జర్నలిస్టులను ఎట్టి పరిస్థితులలోనూ విడిచి పెట్టవద్దని ఉద్యమకారుల జాబితాలో మా పేర్లు కూడా చేర్చాలని మా అసోసియేషన్ తరపున విన్నవించుకుంటున్నాము

మా పేర్ల మీద కేసులు.. పేపర్ క్లిప్పింగ్స్.. వీడియోస్ కానీ ఏమీ ఉండవూ దయచేసి ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని మలిదశ ఉద్యమంలో తెలంగాణ రావడానికి ఎంతగానో కృషి చేసిన మా వీడియో జర్నలిస్టులను ఉద్యమకారులుగా



గుర్తించాలని

అసోసియేషన్ ప్రెసిడెంట్ నందూరి హరీష్,.. జనరల్ సెక్రటరీ సన్నీ,.. ట్రెజరర్ విజయ్ కుమార్,.. జాయింట్ సెక్రెటరీ జనార్దన్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ లు వీడియో జర్నలిస్ట్ లా అభ్యంతరాలను

పెద్దలకి సమగ్రంగా వివరించారు

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మరియు సీనియర్ వీడియో సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు

# రాష్ట్ర గవర్నర్ శుక్లా దృష్టికి విద్యారంగ సమస్యలు

**ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర గవర్నర్ కు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య వినతులు**

**శేరిలింగంపల్లి,జూలై 25 (ప్రజాజ్యోతి):** శనివారం లోక భవన్ లో రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసిన టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు. విద్యారంగ సమస్యలతో పాటు, ఈ -కుబేర పెండింగ్ బిల్స్ క్లియరెన్స్ కు సంబంధించి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల కి వినతి పత్రం ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అందజేశారు. ఈ సమస్యలు గత కొన్నేళ్లుగా పరిష్కారం కాకపోవడం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారని గవర్నర్ దృష్టికి ఎమ్మెల్సీ కొమరయ్య తీసుకెళ్లారు. గవర్నర్ కి ఎమ్మెల్సీ ఇచ్చిన ప్రతిపాదనలు... 1. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న పీఆర్సీ ని ప్రకటించి 51% ఫిట్‌మెంట్ అమలు చేయాలి 2. ఈ-కుబేర వేదికగా ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అప్లికేషన్స్ పరిష్కరించి రావాల్సిన బిల్లులు క్లియర్ చేయాలి 3. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన 6 డిఎ లు వెంటనే చెల్లించేలా చూడాలి. 4. ఉద్యోగులకు సంబంధించిన రీటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల అయ్యేలా చూడాలి 5. ముఖ్యంగా హెల్త్ ట్రస్ట్ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే వరకు ఉపాధ్యాయుల వేతనాల నుండి కోతలు నిలిపివేయాలి. 6. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల కోసం వార్షిక క్యాలెండర్ ప్రకటించి పారదర్శకంగా అమలు చేయాలి. 7. ప్రత్యేక టెట్ లో అర్హత మార్కులను 40 శాతంగా నిర్ణయించి, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు దరఖాస్తు సౌకర్యం కల్పించాలి.

8. రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థల్లో ఏకరీతి పనివేళలు, టైమ్‌టేబుల్ అమలు చేయాలి. 9. కేజీబీవీ,సమగ్ర శిక్ష సిబ్బందికి సమ్మె కాలపు వేతనాలు విడుదల చేసి, కనీస వేతనాలు అందేలా చూడాలి. 10. మోడల్ స్కూల్--010 సమస్యను త్వరితగతిన పరిష్కరించాలి.

11. జి.ఓ. ఎంఎస్. నెం.190ను విద్యాశాఖలో కూడా పూర్తిస్థాయిలో అమలు చేసి, అర్హులైన ఉద్యోగులకు ప్రయోజనాలు కల్పించాలి.

12. డీఎస్సీ--2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేసి, సుప్రీంకోర్టులో ఉన్న ఎస్ఎల్పీని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి.

13. సీపీఎస్ స్థానంలో అర్హులైన ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి.



14. గురుకుల, ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల సేవా, ఆర్థిక, పరిపాలనా సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలి. 15. రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థల్లో ఏకరీతి పనివేళలు, టైమ్‌టేబుల్ అమలు చేయాలి. గవర్నర్ సానుకూల స్పందనడ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య వినతులపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల త్వరలో పరిష్కారం అయ్యేలా చూస్తామని స్పష్టమైన భరోసా ఇచ్చారు.

# పట్నం రుక్కమ్మకు అశ్రునివాళి

**భారీ జనసందోహం మధ్య అంత్యక్రియలు**

**పట్నం సోదరులను పరామర్శించిన రాజకీయ ప్రముఖులు**







**చేవెళ్ల జూలై 25(ప్రజా జ్యోతి):** శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిల మాతృమూర్తి పట్నం రుక్కమ్మ అంత్యక్రియలు శనివారం స్వగ్రామం గొల్లూరుగూడలో భారీ జనసందోహం మధ్య నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళు లర్పించారు. ఉదయం వరకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పట్నం మహేందర్ రెడ్డి నివాసంలో పార్థివదేహాన్ని బంధువులు, అభిమానుల సందర్శనార్థం ఉంచారు. అనంతరం షాబాద్‌లోని మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి నివాసానికి తరలించి స్థానికులు నివాళులర్పించే అవకాశం కల్పించారు. అక్కడి నుంచి గొల్లూరుగూడకు అంతిమయాత్ర సాగగా, గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తుదివీడ్కోలు పలికారు. బంజారాహిల్స్‌లోని నివాసంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి, పుల్ల నర్మదారెడ్డి, పట్నం అవినాష్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల్లో మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఏ. చంద్రశేఖర్, ఏపీ మాజీ మంత్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, ఈర్లపల్లి శంకర్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేఎస్ రత్నం, కేఎల్ఆర్, జైపాల్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, మెతుకు ఆనంద్, సుధీర్ రెడ్డి, అంజయ్య యాదవ్, రాజేందర్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మలిపెద్ది సుధీర్ రెడ్డి, కొప్పుల మహేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

అలాగే రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ధారాసింగ్, వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పట్నం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

శోకసంద్రంలో గొల్లూరు గూడ రుక్కమ్మను గ్రామస్తులు ఆప్యాయంగా లి"పెద్దమ్మ"లిగా పిలిచేవారు. ఆమె మరణవార్తతో గొల్లూరుగూడతో పాటు కొమరబండ, ముద్యంగూడ, బొబ్బిలిగామ తదితర గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలతో పాటు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి కూడా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తుదివీడ్కోలు పలికారు.

# కరెంట్ కష్టాలతో రైతన్న విలవిల

**మూడిమ్యాలలో త్రీ ఫేజ్ విద్యుత్ లేక వరి సాగు అస్తవ్యస్తం**

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**చేవెళ్ల జూలై 25(ప్రజా జ్యోతి):** మూడిమ్యాల గ్రామ రైతులు విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు లేక ఇప్పటికే ఆందోళనలో ఉన్న రైతులకు త్రీ ఫేజ్ కరెంట్ సక్రమంగా అందకపోవడంతో వరి సాగు ప్రశ్నార్థకంగా మారిందని రైతులు వాపోతున్నారు. వరి నాట్లు వేసే కీలక సమయంలో పొలాలకు నీరు పెట్టేందుకు మోటార్లు నడపాల్సి ఉండగా, విద్యుత్ తరచూ రావడం--పోవడంతో సాగు పనులు నిలిచిపోతున్నాయి. ఎంతో కష్టపడి నారుమడులకు నీరు అందించినా, మధ్యలో కరెంట్ నిలిచిపోవడంతో నీరు భూమిలో ఇంకిపోతూ నార్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా మోటార్లు కాలిపోతుండటంతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. గ్రామంలో విద్యుత్ జంక్షన్ ఉన్నప్పటికీ 24 గంటల సరఫరా లేకపోవడం గమనార్హం. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే విద్యుత్ వస్తోందని, ఆ సమయంలో కూడా తరచూ బ్రేక్‌డౌన్‌లు ఏర్పడి సరఫరా నిలిచిపోతోందని రైతులు చెబుతున్నారు. మూడిమ్యాల చుట్టుపక్కల గ్రామాల్లో విద్యుత్ సరఫరా సజావుగా




కొనసాగుతుండగా, జంక్షన్ ఉన్న తమ గ్రామానికే ఇలాంటి పరిస్థితి నెలకొనడం అన్యాయమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని మూడిమ్యాల గ్రామానికి నిరంతరాయంగా త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా కల్పించి రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని, విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# ఘనంగా మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**యాలాల్ జులై 25 ప్రజా జ్యోతి** యాలాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం జన్మదినాన్ని పురస్కరించుకొని పిఎసిఎస్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెంకటయ్య బి బ్లాక్ అద్యక్షుడు అనిల్ గుప్తా, చెన్నారం సీనియర్ నాయకులు పవన్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు కొడంగల్ మండలం మామిడికుంట హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు మహిపాల్ ను శాలువాలతో సత్కరించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... కష్టపడే మనస్తత్వం ఉన్న మహిపాల్ రాజకీయపరంగా ఎంతో ఓపికతో ఉండడమే కాకుండా గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా తన సమస్యగా భావించి ముందుకు వెళ్లడం వల్ల కాంగ్రెస్ అధిష్టానం అతని యొక్క పార్టీ నిబద్ధతను గుర్తించి మండల అధ్యక్ష పదవిని అందించడం జరిగిందన్నారు. రాజకీయపరంగా మరింత ముందుకు వెళ్లి ఉన్నత పదవులను అధిరోహించాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని తన సేవలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిలు మాజీ సర్పంచ్ మల్లప్ప కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నామన్నారు.

# డీఎస్ పి ఆకస్మికంగా తనిఖీ

**విధుల్లో అప్రమత్తంగా ఉండాలి**

**తాండూర్ డిఎస్పీ నర్సింగ్ యాదయ్య సూచన**




**బషీరాబాద్ జులై 25 ప్రజా జ్యోతి** పోలీస్ సిబ్బంది విధుల్లో నిత్యం అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి నర్సింగ్ యాదయ్యఅన్నారు. తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదవ్ శనివారం బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్లో పలు రికార్డులు, విధుల నిర్వహణ, ఆయుధాల భద్రత, స్టేషన్ పరిశుభ్రత, పాత రికార్డ్స్ ను, పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్, పేకాట, అక్రమ ఇసుక, గంజాయి, బాల్యవివాహాలు, వీటిపై ప్రత్యేక దృష్టి ఉంచాలని ఎస్ఐ విఠల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా విఠలేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో శ్రీనిజ

**ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల పరిశీలన**

**తిమ్మాయిపల్లి గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్‌వోలతో సమీక్ష**



**యాలాల ( జూలై 25 ) ప్రజా జ్యోతి** తొలి ఏకాదశి సందర్భంగా యాలాల మండలంలోని తిమ్మాయిపల్లి శ్రీ విఠలేశ్వర స్వామి దేవాలయాన్ని యాలాల ఎంపీడీవో శ్రీనిజ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతను కాపాడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో శ్రీనిజ,పాఠశాలలోని మరుగుదొడ్ల పరిశుభ్రత,తాగునీటి సౌకర్యాలు,విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బీఎల్‌వోలతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు గ్రామంలో సుమారు 85 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని బీఎల్‌వోలు వివరించగా,మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని ఎంపీడీవో శ్రీనిజ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డిమాజీ మండల అధ్యక్షుడు అయ్యంగారి భీమయ్య,ఉప సర్పంచ్, నర్సింలువార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,అంగన్‌వాడీ టీచర్,ఉపాధి హామీ పథకం సిబ్బంది,బీఎల్‌వోలు గ్రామస్థులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఖచ్చితంగా మెరుగైన పరిహారం ఇవ్వాల్సిందే..

సర్పంచ్ రమాదేవి ఆధ్వర్యంలో రైతుల ధర్నా
తహసిల్దార్ ఆఫీసు వద్ద బైఠాయించిన రైతులు
తప్పుల తడక సర్వేను మళ్ళీ రీ సర్వే చేయాలి
పట్టుబట్టి భీష్మించుకు కూర్చున్న అన్నదాతలు
మెరుగైన పరిహారం కోసం చొరవ తీసుకోవాలి
రాష్ట్ర రైతు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**యాచారం, జులై 25 (ప్రజాజ్యోతి):** పారిశ్రామిక పార్కు కోసం భూములు కోల్పోతున్న మొండిగౌరెల్లి రైతులు సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. రైతులందరికీ తప్పకుండా ఖచ్చితంగా మెరుగైన పరిహారం ఇవ్వాల్సిందేనని భీష్మించుకొని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం ధర్నాకు దిగారు. 19,68,127 సర్వే నెంబర్లలో అధికారులు నిర్వహించిన సర్వే తప్పులు తడకగా ఉందని ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ రీ చేసి మెరుగైన పరిహారం ఇవ్వాలని పట్టుబట్టారు. ఏళ్ల తరబడిగా భూములు నమ్ముకొని ఉన్న రైతులకు చాలీచాలని పరిహారం ఇస్తే రైతుల పరిస్థితి ఏంటని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు విన్న రాష్ట్ర రైతు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి తో ఫోన్లో సంభాషించారు. రైతుల జీవనాధారం వ్యవసాయ భూములేనని ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు మెరుగైన పరిహారం ఇచ్చేలా అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అక్కడినుంచి ఏసీపి కేపీవీ రాజు చొరవతో రైతులంతా ఆర్డీవో వద్దకు చేరుకొని తమకు మెరుగైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులెవ్వరికీ అన్యాయం జరగబోదని రైతులు ఆందోళన చెందవద్దని ఆర్డిఓ చెప్పారు. త్వరలోనే కలెక్టర్ తో సమయం తీసుకుంటామని



విషయాన్ని సర్పంచ్ కు అందజేస్తామన్నారు. రైతులంతా నేరుగా తమ సమస్యల్ని కలెక్టర్ తో చెప్పుకోవాలని చెప్పారు. దీంతో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు శాంతించారు. ధర్నాలో తహసిల్దార్ అయ్యప్ప, సిఐ నందీశ్వర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బలమైన బూత్‌లే కాంగ్రెస్ విజయానికి పునాది

ఎస్ఐఆర్ ఇన్చార్జ్ కృష్ణ చైతన్య రెడ్డి
ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్ రెడ్డి
ప్రజాస్వామ్య పరిరక్షణకు అత్యంత కీలకం ఓటు హక్కు
మండల కేంద్రంలో బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం
మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో సమావేశం



**యాచారం, జులై 25 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో 59వ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తనయుడు మాల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఎస్ఐఆర్ ఇన్చార్జ్ కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొని దిశా నిర్దేశం చేశారు కృష్ణ చైతన్య రెడ్డి, అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా అత్యంత కీలకమైనదన్నారు. సర్ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పని చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అన్నారు. సర్ ప్రక్రియ, బిఎల్ఏల విధులు, బూత్ వారీ కార్యాచరణ, ఓటరు జాబితా పరిశీలన, ఓటర్లకు అందించాల్సిన సహాయం, ఎన్నికల సన్నద్ధతపై సమగ్రంగా చర్చించారు. "బలమైన బూత్‌లే కాంగ్రెస్ విజయానికి పునాది ప్రతి ఓటరును చేరుకుందాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం" అన్నారు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో భవిష్యత్తులో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడానికి ప్రతి బి ఎల్ ఎ ప్రతి ఓటరును తట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలియజేశారు. మాజీ ఎంపీపీ శ్రీ రాచర్ల వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు ముత్యాల వెంకట్ రెడ్డి, నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్వరం గెలిచింది... ప్రజాస్వామ్యం నిలిచింది!

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయమే -- కాంగ్రెస్ పార్టీ





**పరిగి, జూలై 25 (ప్రజాజ్యోతి):** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయడం విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని, ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలిచిందని శనివారం పరిగి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయిందన్నారు. వరుసగా పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. గత 25 రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిందని తెలిపారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలుపుతూ వారి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని, కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ముందు నిరసన చేపట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థుల ఐక్య పోరాటం, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతు, కాంగ్రెస్ పార్టీ నిరంతర ఉద్యమం ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఇది ఒక వ్యక్తి రాజీనామా మాత్రమే కాదు... విద్యార్థుల స్వరం గెలిచిందని, ప్రజాస్వామ్యం నిలిచిందనే దానికి నిదర్శనం అని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు, నిరుద్యోగుల హక్కులను కాలరాసే ప్రయత్నం జరిగితే కాంగ్రెస్ పార్టీ మరింత తీవ్రంగా పోరాడుతుందని హెచ్చరించారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రయోగాలా..?
# అస్తవ్యస్తమైన విద్యా వ్యవస్థపై తల్లిదండ్రుల ఆగ్రహం

**మోమిన్ పెట్ జూలై 25( ప్రజా జ్యోతి)** శిక్షణల పేరుతో తరగతులకు అంతరాయం.. పేద విద్యార్థులే నష్టపోతున్నారన్నఆవేదనటీచర్లకొరత,సర్దుబాట్లలో జాప్యం.. అల్పాహారం, మధ్యాహ్న భోజన అమలుపైనా ప్రశ్నలుప్రభుత్వ ఆదేశాల మేరకే అమలు చేస్తున్నాం.. త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తాం" -- మండల విద్యాధికారి నర్సింలు

ప్రభుత్వపాఠశాలల్లో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోందని, దీని ప్రభావం ప్రధానంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులపై పడుతోందని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన విద్య అందిస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు.

వేసవి సెలవుల్లో నిర్వహించాల్సిన ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలను విద్యా సంవత్సరం మధ్యలో నిర్వహించడం వల్ల బోధనకు అంతరాయం కలుగుతోందని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఒకవైపు శిక్షణలకు ఉపాధ్యాయులు వెళ్లడం, మరోవైపు సెలవుల కారణంగా మరికొందరు అందుబాటులో లేకపోవడంతో అనేక పాఠశాలల్లో విద్యార్థులు పూర్తి స్థాయిలో బోధనకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై దాదాపు రెండు నెలలు పూర్తవుతున్నప్పటికీ ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పూర్తికాకపోవడంతో కొన్ని పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు



పలువురు తరగతులకు బోధించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థుల అభ్యాసంపై తీవ్ర ప్రభావం పడుతోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విద్యార్థులకు అందించాల్సిన అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల అమలులో కూడా జాప్యం కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రకటనలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో అమలు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

అదేవిధంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, ఉపాధ్యాయుల ఖాళీలు, డిజిటల్ విద్యా సదుపాయాల లేమి వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని వారుకోరుతున్నారుమండల విద్యాధికారి నర్సింలు స్పందన

ఈ అంశాలపై మండల విద్యాధికారి నర్సింలును వివరణ కోరగా, "ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకే నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అమలు చేయడం మా బాధ్యత. ఉపాధ్యాయుల సర్దుబాటు, అల్పాహారం, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన అంశాలు దశలవారీగా పూర్తి చేస్తాం. త్వరలోనే అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

అయితే, విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వ నిర్ణయాల అమలుతో పాటు క్షేత్రస్థాయిలో కూడా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యావేత్తలు కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు, పోషకాహార పథకాల అమలుపై ప్రభుత్వం అత్యవసరంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి: పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి




**పరిగి, జూలై 25 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం పరిగి పట్టణంలోని పిఎస్ నెం. 214, 215 లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 3 వరకు వేచి చూడకుండా ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో నింపి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకోవడం అవసరమని తెలిపారు. అలాగే నిజమైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇన్‌చార్జి అన్వర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మాజీద్, బీఎల్ఏ అఫ్రోజ్, బీఎల్ఓలు నుస్రత్, నర్సమ్మ, కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని జుంటుపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామికి పాలాభిషేకం,జలాభిషేకం

తొలి ఏకాదశి సందర్భంగా భక్తులకు అల్పాహారం పంపిణీ చేసిన శ్రీరామపురం హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు



**యాలాల జూలై 25 ప్రజా జ్యోతి** జుంటుపల్లితొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాలాల మండలంలోని జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం గుట్ట కింది భాగంలో స్వయంభువుగా శ్రీరాముడు తన విజయయాత్రలో ప్రతిష్ఠించినట్లు విశ్వసించే శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు,రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పాలాభిషేకం, జలాభిషేకం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు,పుణ్య దంపతులు కలిసి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. దంపతులతో కలిసి నిర్వహించిన ఈ అభిషేక కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని,భక్తి భావాలను మరింత పెంపొందించిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.తొలి ఏకాదశి సందర్భంగా దేవాలయం ఆవరణం భక్తజనాలతో కిక్కిరిసిపోయింది.శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో భజన సంకీర్తనలు,గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ముఖ్యంగా బ్రహ్మసూత్రం కలిగిన శ్రీ రామలింగేశ్వర స్వామి శివలింగాన్ని దర్శించుకోవడం ఎంతో దైవానుభూతిని కలిగించిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం భక్తులు స్వామివారి ఆశీర్వాదాలు పొందుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా శ్రీరామపురం హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు దౌలాపూర్ గ్రామనికి నర్సిములు భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు.కమిటీ సభ్యుడు నర్సిములు మాట్లాడుతూ,తొలి ఏకాదశి హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినమని,ఈ రోజున భక్తులు ఉదయాన్నే స్నానమాచరించి శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారని తెలిపారు.ఉపవాస దీక్ష, తులసి పూజ,విష్ణు సహస్రనామ పారాయణం చేయడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతతతో పాటు దైవ అనుగ్రహం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు దేవాదాయ శాఖ అర్చకులు భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో సొంతింటి కోసం దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న పేద, దిగువ మధ్యతరగతి ప్రజలను మరోసారి రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా స్కెచ్ వేసింది. నగర నడిబొడ్డున ఇందిరమ్మ టవర్స్ పేరుతో రూ. 40 నుంచి రూ. 60 లక్షల విలువైన ఫ్లాట్లను కేవలం రూ. 6 లక్షలకే ఇస్తామంటూ సరికొత్త సెంటిమెంట్ రగిలిస్తోంది. రూ. 5 లక్షల సబ్సిడీ, రిజర్వేషన్ల శాతం, మీ-సేవ దరఖాస్తులు అంటూ సుదీర్ఘమైన నిబంధనల జాబితాను ప్రకటిస్తూ.. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఈ స్కీమ్ తెరపైకి తెచ్చారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.గతంలో కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి, లక్షలాది మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఓట్ల పండగ ముగిశాక పేదలను నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన అరకొర ఇళ్లకు పరిమితం చేసింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే కేసీఆర్